విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 29, అక్టోబర్ 2024

ముస్సిపల్ ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల: పట్టణంలో మున్సిపల్ స్థలాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆక్ర మణలకు, కబ్జాలకు గురైన మున్సివల్ స్థలా లను పరిశీలించి స్వా ధీనం చేసుకొని ప్రజా అవసరాలకు ఉపయోగించాలని, మున్సివల్ స్థలాల్ని ఆక్రమించిన వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని కోరుతూ అఖిలపక్ష పార్టీల ఆధ్వ ర్యంలో జిల్లా కలెక్టర్ రాజకుమార్ గణియాకు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతలయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు గోకారి, బాష తపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో 115 సంవత్సరాల చరిత్ర కలిగిన మున్సిపాలిటీకి కోట్లాది రూపాయలు విలువైన మున్సిపల్ స్థలాలున్నాయని, వాటిని కాపాడి, మున్సివల్ స్టలాలపై శ్వేతపత్రం విడుదలచే చేయాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఆస్తులను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి మున్సిపల్ ఆస్తులపై శ్వేత పత్రంవిడుదల చేయాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

బయటపడ్డ కాలం చెల్లిన మందులు

ఆర్ఎంపీల క్లినిక్‌లపై దాడులు



విశాలాంధ్ర - ప్యాపిలి: పట్టణంలో సోమవారం శ్రీరామ థియేటర్ సాయన్న క్లినిక్, బస్టాండ్ ఆవరణంలో ఉన్న వరుణ్ క్లినిక్లను ప్రభుత్వ వైద్యాధికారి వాణిశ్రీ తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా సాయన్న క్లినిక్‌లో కాలం చెల్లిన మందులు బయటపడ్డాయి. రోగులకు సెలూన్ బాటిల్స్ ఎక్కించి వైద్యం చేస్తున్నారని, ఆర్ఎంపీలు కేవలం వైద్య పరీక్షలు నిర్వహించా లని, కాలం చెల్లిన మందులు రోగు లకు ఇచ్చి వారి నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తూ వారి ప్రాణాలతో చలగాటం చేస్తున్నారన్నారు. పట్టణంలో ఆర్ఎంపీలు, వారే మెడికల్ స్టోర్‌లు, నిర్వహిస్తున్నారని వారి దగ్గర ఏమాత్రం దీనికి సంబంధించిన అర్హత పత్రాలు కూడా లేవని ఆమె అన్నారు. రోగులు వైద్యం కోసం వస్తే ఆర్ఎంపీలు వెంటనే వారికి ల్యాబ్ లో రక్తపరీక్షలు చేయాలని అయితే ల్యాబ్ లో రక్తపరీక్షలకు రూ.800 నుండి రూ.వెయ్యి వరకు ఫీజులు వసూలు చేస్తారు. ఆర్ఎంపి రోగికి టైఫాయిడ్, మలేరియా జబ్బులు ఉన్నాయని వారికి ఐదు రోజులు వైద్యం చేయాలని ఒక్కొక్క రోజుకు సెలూను బాటిల్ పేరుతో రూ.1500 నుంచి రూ.2 వేల వరకు వసూలు చేస్తు న్నారని మాకు ఫిర్యా దులు వచ్చాయి, ఆర్ఎంపీలు పనితీరు మార్చుకోవలని లేకపోతే జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆమె హెచ్చరిం చారు. ఈమె వెంట వైద్య సిబ్బంది రాఘవేంద్ర గౌడ్, మహేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రకాశం బ్యారేజ్ టు శ్రీశైలం సీ ప్లేన్ సర్వీస్

విశాలాంధ్ర - నంద్యాల : శ్రీశైలం పాతాళ గంగలోని కృష్ణానది, బెజవాడ ప్రకాశం బ్యారేజీ ల్యాండింగ్ పాయిం ట్లుగా సీ ప్లేన్ సర్వీసును ప్రభుత్వం ప్రారంభించ నుంది. శ్రీశైలంలో నవంబర్ 9న ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. లాంఛనంగా సీప్లేన్ సర్వీసును ప్రారంభించను న్నారు. ఈ ప్లేన్ సర్వీస్ కోసం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కృషి చేశారు. గాలిలో ఎగర గలిగే, నీటిపై తేలగలిగే, ఎక్కడైనా ల్యాండ్ అవ్వగలిగే కెపాసిటీ ఉన్న ఈసీ ప్లేన్స్ అమెరికా, మాల్దీవులు వంటి దేశాలలో పర్యాటకంగా అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తున్నాయి. రాష్ట్రంలో తీరప్రాంతం అధికంగా ఉన్న నేపథ్యంలో పర్యాటకంగా ఏపీకి ఇది బాగా ఉపయోగ పడుతుందని రామ్మోహన్ నాయుడు ఈ ప్రాజెక్టు ఏపీకి వచ్చేలా కృషిచేశారు. ఈ విమానాలు పర్యాటకం గానే కాకుండా మెడికల్ ఎమర్జెన్సీ సమయంలో, ఏవైనా ప్రకృతి విపత్తుల సమయంలో ఉప యోగపడ తాయి. కేంద్రం సీ ప్లేన్ విధా నాన్ని ప్రవేశపెట్టిన వెంటనే దానిని ఏపీలో అమలు చేయాలని ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు నిర్ణయించారు. ఆ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సీప్లేన్ అందుబాటు లోకి వస్తే పర్యాటకంగా అటు విజయవాడ, ఇటు శ్రీశైలంకు మంచి బూస్టప్ అవుతుంది. పర్యాటకులు ఒకే రోజు తక్కువ వ్యవధిలో రెండు పుణ్యక్షేత్రాలను దర్శించుకునే అవకాశం లభిస్తుంది. ప్రజాదరణ ఉంటే మరిన్ని సీ ప్లేన్ సౌకర్యలను ఇతర చోట్లకూడా ఏర్పాటు చేసే అవకాశాలు ఉంటాయి.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర - వెలుగోడు: మండలంలోని తహశీల్దార్ కార్యాలయం నందు ఏవో పవన్ కుమార్ సమక్షంలో సోమవారము ప్రకృతి వ్యవ సాయ విభాగం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ప్రదర్శన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ శ్రీనివాస గౌడ్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్ పాల్గొ న్నారు. వారు మాట్లాడుతూ ఆరోగ్యకర మైన పంటలు పండించి నేల సారవంతం పెంచడమే కాకుండా ప్రజా ఆరోగ్యం పెంచుకోవాలని సూచించారు. మండల స్థాయి అధికారులతో పాటు ప్రకృతి వ్యవసాయ విభాగ సిబ్బంది నారాయణ స్వామి, సుందరం, భాస్కర్ పాల్గొన్నారు.

అక్రమ మద్యం సీజ్, కేసు నమోదు

విశాలాంధ్ర - పాములపాడు: అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోనికి తీసుకొని మద్యన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన మండలంలోని క్రిష్ణానగర్ కొట్టాల మిట్టకందాల గ్రామాల మధ్య చోటు చేసుకుంది. ఎస్ఐ సురేష్ బాబు వివరాల మేరకు సోమవారం కె.సో ముల నాయక్ అక్రమంగా మద్యం తరలిస్తున్నట్టు విషయం తెలియ డంతో పోలీస్ బృందంతో వెళ్లి కృష్ణానగర్ కొట్టాల గ్రామం నుండి మిట్టకందల గ్రామంలోకి పోవు రస్తాలో ఆంజనేయ స్వామి గుడి దగ్గర సోమ్లా నాయక్‌పై దాడిచేసి అతని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యేసయ్య, రైటర్ రామేశ్వరరావు, తదితర పోలీస్ కానిస్టేబులు పాల్గొనడం జరిగింది.

వాహనాలు ఎదురుపడితే అంతే..

విశాలాంధ్ర - రుద్రవరం: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో వాహనాలు ఎదురెదురు పడితే చాలు అంతే. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోతున్నాయి. బాటసారులు నడవాలంటే నరకయాతన పడాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. సోమ వారం రుద్రవరంలో వారపు సంత కావడంతో చుట్టుపక్కల గ్రామస్తులు సంతకు వస్తూ పోతుంటారు. సోమవారం రెండు వాహనాలు నడి రోడ్డుపై ఎదురెదురు పడడంతో వాహనదారులతోపాటు గ్రామస్తులు బాటసారులు నరకయాతన పడాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. అధికారు లు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి

విశాలాంధ్ర - చాగలమర్రి : ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో 5568 పక్కా గృహాల నిర్మాణాలు పూర్తయినట్లు హౌసింగ్ డిఇ విజయ్ బాబు తెలిపారు. సోమవారం చాగలమరి ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్లో 9502 గృహాలు మంజూరు కాగా 5568 గృహాలు పూర్తయ్యాయన్నారు. 1564 గృహాలు పనులు ప్రారంభించలేదన్నారు. మార్చి 31 నాటికి పనులు పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులకు 90 రోజుల ఉపాధి పని దినాలు కల్పించాలన్నారు. బిఎల్ కింద 1267 గృహాలు ఉన్నాయని తెలిపారు. 2316 గృహాలు గాను 746 గృహాలు పూర్తయ్యాయన్నారు. బిఎల్ కింద 851 గృహాలు ఉన్నాయని, ఆర్ఎల్ కింద 121 గృహాల పనులు జరిగాయని తెలిపారు.హౌసింగ్ సహాయ అధికారులు పనులు వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్, ఏపివో నిర్మల, హౌసింగ్ ఏఈ నరసింహారావు, వర్క్ ఇన్స్పెక్టర్ ఓబులేసు, ఇంజనీరింగ్ సహయకులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - రుద్రవరం: మండలంలోని చిన్న కంబలూరు గ్రామ సమీపంలో మోటార్ సైకిల్‌పై నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాల య్యాయి. గ్రామస్తులు వివరాల మేరకు సోమవారం సిరివెళ్ల మండలం గోపవరం గ్రామానికి చెందిన మురళి అనే వ్యక్తి మండలంలోని గుర్రప్ప స్వామి గుడి దగ్గర జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లి ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో చిన్న కంబలూరుగ్రామ సమీపంలో మోటార్ సైకిల్ అదుపుతప్పి కింద పడడంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి అన్నారు. దీంతో అతన్ని 108 వాహనం ద్వారా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు అన్నారు.

మృతికి టీడీపీ నాయకుల సంతాపం

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణానికి చెందిన మాధవి సప్లయర్స్ యజమాని పోరుమళ్ళ శ్రీకాంత్ (44) గుండె పోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌బాష సోమవారం ఆయన మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, కొలిమి మాబు షరీఫ్, జెట్టి నాగరాజు, మౌలాలి, హనీఫ్ నాగూర్, బారిక్ చామల్ మా భాష, జల్సా గౌస్ మొహిద్దిన్, రాజేంద్ర తదితరులు ఉన్నారు.

మహిళా ఆత్మహత్య..

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల పరిధిలోని అమ్మదాల గ్రామానికి చెందిన ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఆమదాల గ్రామానికి చెందిన రామాంజనేయులు కొలిమిగుండ్ల పట్టణానికి చెందిన లీలావతికి నాలుగేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఓ కూతురు ఉంది. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి లీలావతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్య గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రజల ఆరోగ్యమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - నందికొట్కూరు: ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య, లోక్ సభ టీడీపీ ఫ్లోర్ లీడర్ నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి అన్నారు. నందికొట్కూరు పట్టణంలో బీఆర్ఆర్ నగర్ పగిడ్యాల రోడ్డు 24 వార్డులో నూతనంగా నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఎంపీతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య, ఎంపీ డా.శబరి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ లో భాగంగా నేషనల్ హెల్త్ మిషన్ నిధులు రూ,80లక్షలు, మున్సిపల్ సాధారణ నిధులు రూ.30 లక్షల కలిపి రూ.1.10 కోట్లతో ఆరోగ్య కేంద్రం నిర్మించినట్లు తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులు, సౌకర్యలు అందుబాటులో ఉండే విధంగా ఆరోగ్య కేంద్రంలో సదుపాయాలు కల్పించాలని అడిషనల్ డియం హెచ్చుఓ శారదను ఆదేశించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని రోగులకు కేటాయించిన గదులను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ పాఠశాలను ఎంపీ బైరెడ్డి శబరి ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, మున్సిపల్ కమిషనర్ బేబీ, మెడికల్ ఆఫీసర్ సాజిదాఫిర్ దోస్, టిడిపి రాష్ట్ర నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి, కౌన్సిలర్లు చిన్న రాజు, జాకీర్ హుసేన్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికపట్ల హర్షం వ్యక్తం చేసిన నాయకులు

విశాలాంధ్ర- డోన్ : సీపీఐ డోన్ పట్టణ కార్యదర్శిగా మోటా రాముడు, సహాయ కార్యదర్శిగా ఎన్‌కే రామ మోహన్ ఎన్నిక పట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, కె.రాధా కృష్ణ, మండలం కార్యదర్శి బి. నారాయణలు హర్షం వ్యక్తం చేశారు. ఇరువురు విద్యార్థి సంఘంలో పనిచేస్తూ విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నడిపారన్నారు. పట్టణ కమిటీకి ఎన్నిక కావడం మంచిదన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చిన్న వంగలి గ్రామ ఉన్నత పాఠశాల 1985-86లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యా ర్థులు సోమవారం ఆర్థిక సాయం అందజేసారు. వారి సహచర మిత్రు లైన గొడిగనూరు వెంకటేశ్వర్లకు అతని కుమార్తె వివాహ సందర్భంగా రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేసారు. మరో మిత్రుడైన పెద్ద వంగలి మహబూబ్ బాష మరణానంతరం వారి కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వెదురూరు నరసింహా రెడ్డి, ఎర్రమల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి బోరుకు మరమ్మతులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని బ్రిడ్జి సమీపంలో తాగునీటి సంబంధించిన బోరు మోటార్ రెండు రోజుల కిందట మం మ్మతులకు గురైంది. దీంతో బోరునుండి ఓవర్ హెడ్ ట్యాంకు తాగు నీటి సరఫరా నిలిచిపోవడంతో కాలనీలకు త్రాగునీటి సరఫరా అంత రాయం ఏర్పడింది. దీంతో గ్రామ సర్పంచ్ శివరాముడు స్పందించి బోర్ మోటర్‌ను, పైపులను క్రేన్‌తో వెలికి తీసి మరమ్మతులు చేయించి తిరిగి అమర్చారు. తాగునీటి సరపరను పునరుద్ధరించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మురికి నీరంతా పాఠశాలలోకి...

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మండల కేంద్రమైన ఉయ్యాల వాడలో మోడల్ స్కూల్ పక్కనే బీసీ కాలనీ కలదు. కాలనీ లోని వృధా నీరు, వర్షపు నీరు కాలువలు ఉన్నప్పటికీ నీరంతా బయ టకు వెళ్లే మార్గం లేదు. దీంతో నీరంతా పక్కనే ఉన్న పాఠశాలలోకి చేరుతూ ఉంది. పాఠశాలకు అనుబంధంగా బాలికల వసతిగృహం కలదు. ఇందులో 105 మంది విద్యార్థినిలు ఉన్నారు. రాత్రి వేళలో మురుగునీటి ప్రభావంతో పిచ్చి మొక్కలు పెరగడంతో ఎక్కడ విష సర్పాలు సంచరిస్తాయోనని భయం విద్యార్థినిల్లో నెలకొంది. పాఠశా లకు బయట గ్రామాల నుండి, ఉయ్యాలవాడ నుండి 480కి పైగా వచ్చే విద్యార్థులు ఈ నీటిలోనే వెళ్లాల్సి రావడంతో ఎక్కడ అంటు రోగాలు వ్యాప్తి చెందుతాయోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతు న్నారు. సంబంధిత పంచాయతీ అధికారులు చర్యలు తీసుకొని మురు గునీరు పాఠశాలలోకి రాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

క్రీడలలో డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: రాయలసీమ ఇంటర్ కాలేజీ ఎట్ వాలీబాల్ టోర్నమెంట్లో భాగంగా నంద్యాల పట్టణంలోని శ్రీ రామ కృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం జరిగి ంది. పోటీలలో వాలీబాల్ లో బాలుర జట్టు ప్రథమ స్థానంలో, చెస్ పోటీలో బాలుర జట్టు మూడవ స్థానంలో, బాలికల విభాగంలో చెస్ లో మొదటి స్థానంలో నిలిచిందని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి తెలిపారు. గెలుపొందిన వారిని విద్యా సంస్థల డైరెక్టర్ హేమంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ తదితరులు ట్రోఫీలను అందజేశారు.

యాగంటి క్షేత్రంలో వేలం పాటలు

విశాలాంధ్ర -బనగానపల్లె: మండల పరిధిలోని యాగంటి క్షేత్రంలో టెంకాయలు అమ్ముకోవడానికి, కొబ్బరి చెప్పులు పొగు చేసుకోవడానికి, తల నీలాలు ప్రోగు చేసుకోవడానికి వేలంపాటలు ఆలయ ఈవో చంద్రుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. టెంకాయలు అమ్ముకొను హక్కు కొరకు యాగంటిపల్లెకి చెందిన బి.రామనాథ రెడ్డి రూ.13 లక్షలకు హక్కులు దక్కించుకున్నారు. కొబ్బరిచిప్పలు పొగుచేసుకొను హక్కు కొరకు రూ.1.50 లక్షలకు పాతపాడుకు చెందిన కె.సుబ్బా రాయుడు దక్కించుకున్నారు. తలనీలాలు పొగుచేసుకొను హక్కు కొరకు ఎవరూ ముందు రానందున వేలం వాయిదా వేయబడినది. ఈ కార్యక్రమంలో తనిఖీ అధికారి హరిచంద్రా రెడ్డి, బండి మౌళీశ్వర రెడ్డి, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

బెల్లం ఊట ధ్వంసం..

విశాలాంధ్ర -అవుకు: మండలంలోని కొండము నాయినిపల్లి, పిక్కిళ్లపల్లి తండా, మారేమడుగుల గ్రామాల పరిసర ప్రాంతాల్లోని సారా బట్టీలపై దాడి చేసి బెల్లం ఊటను నేలపాలు చేసినట్లు బనగానపల్లి ఎక్సైజ్ సీఐ వర్ధనాదేవి తెలిపారు. ఆమె మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి రవికుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్ రాముడు ఆదేశాల మేరకు నంద్యాల డీఎఫ్‌టీ ఇన్స్పెక్టర్ లక్ష్మణ దాస్ మరియు సిబ్బందితో కలిసి కొండమనాయుని పల్లి, పిక్కిళ్లపల్లి తాండ, మారేమడుగుల గ్రామ పరిసర ప్రాంతాల్లోని ఏడు నాటు సారా బట్టీలపై దారులు చేసి దాదాపు 9 వేల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. సారా తయారుచేసిన అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. బనగానపల్లి, కోవెల కుంట్ల ఎక్సైజ్ ఎస్సైలు కమలాకర్, ప్రవీణ్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర-డోన్ : డోన్ మున్సిపాలిటీలో కరోనా వచ్చినప్పటి నుంచి పనిచేస్తున్న డైలీ వేజ్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, డోన్ నియోజకవర్గ అధ్య క్షుడు ఎం.పుల్లయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అన్వర్, డోన్ నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వచ్చినప్పటి నుంచి మున్సిపాలిటీలో 20 మంది కార్మికులు డైలీ వేజ్‌గా పని చేస్తున్నారని, వారికి మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చే వేతనాలు ఇప్పటి ధరలకు అనుగుణంగా చెల్లించకుండా రూ.12 వేలు ఇవ్వడం వారి శ్రమను దోపిడీ చేయడమే అని ఆరోపించారు. మున్సిపల్ కౌన్సిల్లోనే 15 వేలకు వేతనాన్ని పెంచేలా తీర్మానించారని ఆ తీర్మానాన్ని అమలు చేయాలని కమిషనర్‌ను కోరారు. పెంచిన వేతనాలు సకాలంలో చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 5న బెస్తల సదస్సు

విశాలాంధ్ర - నంద్యాల : బెస్తలు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగా ల్లో వెనుక పడ్డారని బెస్తల అభివృద్ధి కోసం త్వరలో నంద్యాలలో సదస్సు ఏర్పా టు చేస్తున్నట్లు బెస్త ఐక్య వేదిక నాయకులు కూరగా యల ప్రసాద్ తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణం సూరజ్ గ్రాండ్ లో బెస్త ఐక్య వేదిక నాయకులు కూరగాయల ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బెస్త సంఘంలో విద్య, ఉద్యోగ, ఉపాధి తదితర రంగాల్లో చైతన్య పరిచేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు, కావున జిల్లాలోని బెస్త లీడర్లు, మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. త్వరలో జరుపబోయే సదస్సుపై చర్చించేందుకు నవంబర్ 5 తేది మంగళవారం సూరజ్ గ్రాండ్ హోటల్ లో జరుగు సమావేశానికి జిల్లాలోని బెస్త లీడర్లు, మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెస్త ఐక్యవేదిక నాయకులు గగ్గెర వెంకట రమణయ్య,ఎదు సుబ్బయ్య, బొల్లవరం ప్రసాద్, గగ్గెర అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

రక్తదానం చేయడం పునర్జన్మనివ్వడమే..

విశాలాంధ్ర - నంద్యాల : పోలీసు అమరవీరుల సంస్మ రణ వారోత్సవాలలో భాగంగా మెడికల్ క్యాంప్, రక్తదాన శిబి రం ఏర్పాటు చేసి, స్వచ్ఛందంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా రక్తదానం చేశారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో సోమ వారం మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల జిల్లా పోలీసుల కుటుంబ సభ్యులు సంక్షేమం కోసం, సిబ్బందికి అనారోగ్య సమస్యల నుండి తొలగిపోయి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి నంద్యాల శాంతిరాం హాస్పిటల్ వైద్య బృందం వైద్య సేవలు అందించారన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి, కమిటీ సభ్యులు ఉస్మాన్ బాష, మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని సబ్ డివిజన్‌లలో నిర్వహించడం జరిగిందన్నారు. రక్తదానం చేయడం అంటే ఒక వ్యక్తికి పునర్జన్మ కల్పించడమేనని, జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ముందుగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు, ఆర్మడు రిజర్వ్ పోలీస్ అధికారులు, రెడ్ క్రాస్ సిబ్బంది, శాంతిరం హాస్పిటల్ వారి వైద్య బృందం పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మండలంలోని అల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ గాండ్ల నాగశేషయ్య (76) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈయన 2007లో గ్రామ సర్పంచ్‌గా విధులు నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారు. ఈయన మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామ మాది సర్పంచ్ ఆరికట్ల శివరామకృష్ణారెడ్డి, మాజీ గ్రామ ఉపసర్పంచ్ కూలూరు రామకృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ బోరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, తదితరులు తమ ప్రగాడ సంతాపాన్ని వెలిబుచారు. మృతుడికి భార్య నాగరత్నమ్మ, నలుగురు కుమార్తెలు కలరు.

ఆళ్లగడ్డలో పోలీసుల మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: రక్తదానం ప్రాణ దానంతో సమానమని ఆళ్లగడ్డ డిఎస్‌పి రవికుమార్ అన్నారు. పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్ లో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంద ర్భంగా డిఎస్‌పి రవికుమార్ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో డిఎస్‌పి రవికుమార్ పాల్గొని స్వయంగా రక్తదానం చేశారు. పలువురు సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం నిర్వహించారు. అనంతరం రక్తదాతలను అభినం దించి ప్రశంసా పత్రాలను అందజేశారు. రక్తదాన శిబిరంలో ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీం సభ్యులు నన్నేబాయ్ గారి జిలాని, సురేంద్ర, నరేంద్ర, కాసింతో పాటు 127 మంది రక్తదాత లను డిఎస్‌పి అభినందించారు. ఆళ్లగడ్డ తాలూకా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, తాలూకా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వెస్లీ, ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీం అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, సిఐలు చిరంజీవి, హనుమంత నాయక్, సిఐ వంశీధర్, ఎస్ఐలు షేక్ నగీనా, జయప్ప, రమేష్ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత పశుగణన గోడ పత్రికలు విడుదల

విశాలాంధ్ర - డోన్ రూరల్ : 21వ అఖిలభారత పశుగణన గోడ పత్రికలను డోన్ ఎమ్మె ల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి విడులచేసినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ ఆర్.నాగ రాజు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యేతోపాటు ఈ కార్యక్రమంలో డోన్ మున్సిపల్ వైస్ చైర్మన్ హరికిషన్, టిడిపి నాయకులు శేశి రెడ్డి, లక్క సాగరం లక్ష్మి రెడ్డిలు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. డాక్టర్ ఆర్.నాగరాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం 25 అక్టోబర్ 2024 నుంచి 28 ఫిబ్రవరి 2025 వరకు అన్ని గ్రామా ల్లో పట్టణాలలో మొదలు అవుతుందని తెలిపారు.విషయ సేకరణదారులు మీ గృహ సందర్శనకు వచ్చిన సమయంలో తమ వద్ద ఉన్న పశువులు, కోళ్ళ సంఖ్యపై సరైన సమాచారాన్ని వారికి అందించాలన్నారు. పశు గణన మొట్టమొదటి సారిగా 1919 - 1920వ సంవత్సరములో నిర్వహించారన్నారు. అప్పటి నుండి ప్రతి ఐదేళ్లకు ఒకసారి నిర్వహిస్తారన్నారు. ఇప్పటి వరకు 20 పశుగణనలు నిర్వహించబడ్డాయని మరియు చివరి పశు గణన 2019 లో చేశారన్నారు. 21వ పశుగణన 25 అక్టోబరు, 2024న ప్రారంభం కానుందన్నారు.నేషనల్ డైరీ డెవలప్ మెంట్ బోర్డ్ భాగస్వామ్యంతో భారత ప్రభుత్వం అభివృద్ధి చేసిన ఆండ్రాయిడ్ అప్లికేషన్‌ను ఉపయోగించి ఈ పశుగణన ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారన్నారని తెలిపారు.

హెచ్ఎం జయంతి సందర్భంగా విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర - కొలిమి గుండ్ల : మండలంలోని ఎర్రగుడి గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల యందు 20 ఏళ్లుగా గణిత ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించిన పదవి విరమణ చేసిన లక్కిరెడ్డి రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. సోమవారం జడ్పీ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి, కెనడాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్న లక్కిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమారుడు రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మెమెంటో, నగదు బహుమతులను అందించారు.2023-24 విద్యా సంవత్సరం పదో తరగతిలో పాఠశాలకు చెందిన మొదటి రెండవ మూడవ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు తో పాటు మెమెంటోను అందించారు. ఆరు నుండి తొమ్మి దవ తరగతి వరకు ప్రతి తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు, ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ జియోమెట్రి బాక్స్‌లను అందజేశారు. విద్యార్థులందరూ క్రమశిక్షణను అలవర్చుకొని తల్లిదండ్రులు గర్వపడేలా, ఉపాధ్యాయులు మెచ్చుకొనేలా భగ చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 29, అక్టోబర్ 2024

నిరుపేదలకు పట్టాలివ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర – కర్నూలు రూరల్: ఓర్వకల్లు మండలంలోని ఓర్వకల్లు గ్రామంలో గతంలో రెవెన్యూ అధికారులు ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ళ స్థలాల పట్టాలు మంజూరు చేస్తామని చెప్పి వారికి ఇవ్వకుండా లేఔట్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని సీపీఐ నాయకులు ఆరోపించారు. సోమవారం ప్రజా సమస్యల వేదికలో కలెక్టర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథం, ఓర్వకల్లు మండల కార్యదర్శి రమేష్, మండల సహాయ సుధాకర్‌లు మాట్లాడుతూ ఓర్వకల్లు గ్రామంలో ఇల్లులేని నిరు పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని రెవెన్యూ అధికారులు సర్వే నెం.531, 462 ప్లాటు 532/సీ, 892 ప్లాట్లు 532సీ, 104 మొత్తం 1458 ప్లాట్లకు గాని మూడు లేఔట్లు వేయడం జరిగింద న్నారు. ఈ లేఔట్లలో నిజమైన లబ్ధిదారులకు ఇవ్వకుండా కేవలం 25 శాతం మాత్రమే లబ్ధిదారులకు ఇచ్చారన్నారు. మిగిలిన పట్టాలని విచ్చలవిడిగా రియల్ ఎస్టేట్ రూపంలో రూ.30 వేల నుండి రూ.50 వేలు, రూ.70 వేలకు విచ్చలవిడిగా రెవెన్యూ అధికారులు ఇతరులకు అమ్మడం జరిగిందని ఆరోపిం చారు. తక్షణమే విచారణ చేయించి అర్హులైన వారికి పట్టాలు ఇవ్వాలని, అనర్హులకు పట్టాలు అమ్ముకున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

శివారు కాలనీల అభివృద్ధిపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం నగరపాలక కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. నగర కార్యవర్గ సభ్యులు బిసన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని 16, 19, 20, 29, 37, 38 వార్డులలో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు సిపిఐ బృందం దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించడం జరిగిందన్నారు. నగరంలో 52 వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పై ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. శివారు కాలనీల అభివృద్ధిని అధికారులు మర్చి పోయారని వారు దుయ్యబట్టారు. నగరపాలక సంస్థకు శివారు కాలనీల నుండి అత్యధిక ఆదాయం వస్తున్న మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. శివారు కాలనీలో రోడ్లు, డ్రైనేజీ పనులు, గుంతలకు మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను అడిగితే బడ్జెట్ లేదని చెప్తున్నారన్నారు. నగరం అభివృద్ధి చెందుతుందని, ప్రజలు ఓటు వేసి టిడిపిని గెలిపిస్తే రోడ్ల మరమ్మతులకు నిధులు విడుదల చేయకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కమిషనర్, కార్పొరేటర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి రోడ్లకు మరమ్మ తులు, మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను కలుపుకుని సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో కమిషనర్ ఎస్. రవీంద్రబాబును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాస రావు, నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న, కుమార్, అన్వర్, శాఖ కార్యదర్శి మల్లేష్, రామాంజ నేయులు, రామాంజిగౌడ్, సత్యం, కాజా, మున్ని, కుమార్, రాజా, వెంకటేశ్వరమ్మ, ఆశా బేగం, ఆదిలక్ష్మి, లక్ష్మీదేవి, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు మాణిక్యం పాల్గొన్నారు.

నేడు సీపీఐ రాష్ట్ర బృందం పర్యటన..

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు: పత్తికొండ మండలం పందికోన, హంద్రీనీవా రిజర్వాయర్, ప్రధాన కాలువను సీపీఐ రాష్ట్ర బృందం పరిశీలించడానికి మంగళవారం పర్యటిస్తున్నారని సీపీఐ జిల్లా కార్య దర్శి బి.గిడ్డయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పందికోన రిజర్వాయర్ పనులను పూర్తి చేసి పూర్తిస్థాయిలో కుడి, ఎడమ కాలువల ద్వారా పంట పొలాలకు నీళ్లు ఇవ్వాలని, హంద్రీ నీవా ప్రధాన కాలువను వెడల్పు చేసే విస్తరణ పనులు చేపట్టాలని కోరుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో నిధులు కేటాయింపులు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేయడానికి సీపీఐ రాష్ట్ర బృందం పర్యటిస్తుందన్నారు. ఈ బృందంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, డి.జగదీష్ తదితరులు పాల్గొంటున్నారని, జయప్రదం చేయాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన క్రీడో విద్యార్థులు

విశాలాంధ్ర – కర్నూలు : బి.తాండ్రపాడులోని క్రెడో పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న సమన్విత, పదవ తరగతి చదువుతున్న భార్గవ్ రెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లా తరపున రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చదరంగం పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రావ్య లక్ష్మి తెలిపారు. ఎన్నికైన క్రీడాకారులను క్రెడో స్కూల్ డైరెక్టర్ కార్తీక్, హెడ్ కోచ్ అగ్నివేష్ అభినందించడం జరిగింది. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ఎన్నిక కావాలని ఆకాంక్షించారు.

క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతాయి

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాస నిర్మాణానికి దోహదపడుతాయని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ అన్నారు. వచ్చే నెల 9న నిర్వహించే ఉర్దూ యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నగరంలోని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో విద్యార్థులకు, సిబ్బందికి క్రికెట్, వాలీబాల్, షటిల్ బాడ్మింటన్, కబడ్డీ, త్రోబాల్ క్రీడాంశాలలో పోటీలను నిర్వహించారు. పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకోని మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ దినచర్యలో క్రమం తప్పకుండా వ్యాయామం, క్రీడలకు సమయం కేటాయించడం వల్ల ఆరోగ్యంగా, చురుకుగా ఉంటారని పేర్కొన్నారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మహబూబ్ బాష, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ పాల్ కృపాకర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

విశాలాంధ్ర–ఆస్పరి: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని మండల వ్యవసాయ అధికారి నరేంద్ర కుమార్ అన్నారు. సోమవారం వ్యవసాయ కార్యాలయంలో ఫర్టిలైజర్స్ డీలర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, ప్రజలతో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ శాఖలలో ఆర్‌టిఐ యాక్ట్ ద్వారా ప్రభుత్వం నుండి ఎలా సమాచారం సేకరిం చాలో వివరించారు. పంటల సస్యరక్షణ పద్ధతులపై రైతులు అవగా హన పెంచుకోవాలనీ, రైతులకు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.

పశువులను గాయపరిచిన వ్యక్తిపై కేసు

విశాలాంధ్ర గోనెగండ్ల: మండల కేంద్రమైన గోనెగండ్లలో గ్రామంలోని మూగజీవాలైన పశువులను గుర్తుతెలియని అగాంతకుడు, దాడిచేసి కత్తితో పొడిచి వెళ్లాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానితునిగా గోనెగండ్ల సీఐ గంగాధర్ సూచనల మేరకు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది గ్రామంలోని సైకో చేతిలో గాయపడిన పశువుల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనుమానితులను పోలీస్ స్టేషన్‌లో విచారణ చేయగా గ్రామానికి చెందిన బండమీది గోకారి గుర్తించారు. ఇతను రాత్రి వేళలో పెద్ద మర్రివీడుకు వెళ్లే రోడ్డులో ఉన్న వడ్డె లక్ష్మీ నారాయణ కళ్ళము దొడ్డిలో కట్టి ఉంచిన ఎద్దుకు, దొడ్డిలోని కోడె దూడను కత్తితో కోసి రక్త గాయం చేసినారని, ఇంకా గ్రామంలో లక్ష్మీ పేటలో గేదెలకు కత్తి తో కోసి రక్త గాయం చేసి ఎవరికి దొరకకుండా, తిరుగుతున్నాడు. సోమవారం నిందితున్ని అరెస్ట్ చేసి రిమండ్‌కు తరలించడమైనదని సిఐ గంగాధర్ తెలిపారు.

మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర – కర్నూలు సిటీ: నగరంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి, అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 21 ఫిర్యాదులు వచ్చాయి. అర్జీదారుల నుండి కమిషనర్ ఫిర్యాదులు స్వీకరిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కమిషనర్ ఆర్‌జివి క్రిష్ణ, ఆరోగ్యధికారి కె.విశ్వేశ్వర రెడ్డి, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్‌ఓ జునైద్, టిపిఆర్‌ఓ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

మంజూరుకాని ఇళ్లకు బిల్లులు మంజూరు

విశాలాంధ్ర–మద్దికెర : మండలంలో మంజూరు కాని ఇళ్లకు బిల్లులు మంజూరు అవుతున్నాయని సీపీఐ మండల కార్యదర్శి కామ్రేడ్ నాగ రాజు యాదవ్, మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కామ్రేడ్ కోదండ రాముడు సోమవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లకు ఇంతవరకు ఎలాంటి బిల్లులు మంజూరు కావడం లేదని, ఇది ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఎద్దేవ ఎద్దేవా చేశారు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు బాధితులు మొరపెట్టుకున్న ఎలాంటి ఫలితం లేదని, మంజూరు కానీ ఇళ్లకు బిల్లులు మంజూరు ఎలా చేస్తారని సీపీఐ నాయకులు హెచ్చరించారు. కొనసాగితే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు.

సీఆర్ రీడర్స్ ప్రింటర్ నేటి నుంచి అమల్లోకి

విశాలాంధ్ర – కర్నూలు వైద్యశాల: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రేడియాలజీ విభాగంలో ఫ్యూజ్ సిఆర్ రీడర్ ప్రింటర్ అందుబాటులోకి వచ్చినట్లు హాస్పిటల్ పర్యవేక్షకులు డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి ఆసుపత్రిలో అదనంగా ఉన్న సిఆర్ రీడర్స్ ప్రింట్ కొరకు అధికారులతో మాట్లాడి కర్నూలు హాస్పిటల్కు వచ్చేటట్లు కృషి చేశామని తెలిపారు. నేటి నుంచి తొందరగా పేషెంట్లకు ఎక్స్రే ఫిలిమ్స్ ప్రింట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రేడియాలజీ విభాగ వైద్యులు డా.హరినాథ్, డిప్యూటీ సివిల్ సర్జన్ డా.వెంకటరమణ, చీఫ్ రేడియోగ్రాఫర్ రామసుబ్బయ్య ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.03

వలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర–పత్తికొండ: రాష్ట్రవ్యాప్తంగా వలంటీర్లను తక్షణమే విధులలోకి తీసుకోవాలని ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దయ్య, హనుమేష్‌లు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా వలంటీర్లకు గౌరవ వేతనం రూ.10 వేలలు ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు పూర్తయినా వాలంటీర్ల వ్యవస్థ పై ఏమాత్రం మాట్లాడడం లేదని విమర్శించారు. వాలంటీర్లను తక్షణమే విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్ ఏఐవైఎఫ్ తుగ్గలి మండల అధ్యక్ష, కార్యదర్శులు వినోద్, చిరంజీవి, నాయకులు విజయ్, వలంటీర్లు రవి, రజని, రమాదేవి, లలిత, ఆసిఫ్ పాల్గొన్నారు.

ఇసుక ధర టన్నుకు రూ.88లు తగ్గింపు

విశాలాంధ్ర – బ్యూరో కర్నూలు: రాష్ట్ర ప్రభుత్వం ఇసుకకు సీనరేజీ ఫీజు, డీఎంఎఫ్, మెరిట్ కింద మెట్రిక్ టన్నుకు రూ.88 ఉండగా, ప్రస్తుతం ప్రభుత్వం ఆ ఫీజులను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు అక్రమంగా ఇసుకను తరలించకుండా అంతరాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నదీ పరీవాహక గ్రామాల ప్రజలు పంచాయతీ సెక్రెటరీల అనుమతితో స్వంతపనులు, గ్రామ అవసరాలు,కమ్యూనిటీ పనుల కోసం యంత్రాలు లేకుండా ఎద్దుల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను రవాణా చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, గనుల శాఖ డిడి రవిచంద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, డిపిఓ భాస్కర్, డిటిసి శాంతకుమారి, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సిద్ధం కావాలి

విశాలాంధ్ర– చిప్పగిరి: ఆలూరు వైసీపీ మండల స్థాయి నాయకులతో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్తలు నాయకులు ఇకనుండి ప్రభుత్వ విధ్వంస రాజకీయానికి ఎదురు నిలబడి ప్రజలకు జగన్ మోహన్ రెడ్డిలి ఏ విధంగా అయితే మంచి చేశారో ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీని బలంగా సంసిద్ధం చేసుకోవాలని ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే విరుపాక్షి వైసీపీ నాయకులను ఆదేశించారు. ప్రతి మండలంలోని గ్రామ మండల నియోజకవర్గ కమిటీలు వేయడం ద్వారా నాయకులలో ఉత్సాహం రెట్టింపు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలూరు ఆస్పరి మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు..

విశాలాంధ్ర – ఆదోని రూరల్: మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ మండగిరి కాలనీలో టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ ఆదేశానుసారంతో మండగిరి టీడీపీ నాయకుడు బాబురావు ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమన్ని శరవేగంగా కొనసాగించారు. టీడీపీ అవలంబిస్తున్న విధివిధానాలను కార్యకర్తలకు వివరిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కొనసాగించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి అత్యధిక సభ్యులను చేర్చి చేర్పించి పార్టీ పరిస్థితికు కృషి చేయాలని ఆమె కోరారు.

మండలంలో ప్రారంభమైన పార్టీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర – నందవరం : మండల కేంద్రమైన నందవరంలో లింగాయత్ కాలనీ నందు టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జె నాగరాజు గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ జె.పుష్పావతి ప్రారంభించారు. సందర్భంగా వారు మాటాడుతూ టిడిపి అంటే క్రమశిక్షణ గల పార్టీ అని, సభ్యత్వం ఉన్న నాయకులను కార్యకర్తలను కాపాడుకోవడం, నియోజకవర్గం నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన సియం చంద్రబాబు, ఎమ్మెల్యేబి విజయ నాగేశ్వర్ రెడ్డిలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గడ్డం నాగన్న, రెహ్మాన్, గోవిందు, నాగప్ప, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

పరిష్కారంలో గడువు దాటితే చర్యలు తప్పవు

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీల పరిష్కారంలో గడువు దాటితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష అధికారులను హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆదోనిలో నీటి సరఫరాకు సంబంధించి వచ్చిన అర్జీ పరిష్కారంలో గడువు దాటడంపై కలెక్టర్ ఆదోని మున్సిపల్ కమీషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఆర్డీఓ పత్తికొండ, ఆర్డీఓ కర్నూలు, డిపిఓ, సబ్ కలెక్టర్ ఆదోని, వ్యవసాయ శాఖ, పంచాయతీ రాజ్ ఈఈ, పత్తికొండ సర్వేయర్, డిఐజి కర్నూలు, ఆర్జేడీ కర్నూలు, ఎమ్మిగనూరు ఎస్డిపిఓల వద్ద 33 అర్జీలు రీఓపెన్ అయ్యాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్‌ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మండలంలో ఊపందుకున్న సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర– తుగ్గలి: మండలంలోని ప్రజలు టీడీపి సభ్యత్వ నమోదుకు మొగ్గు చూపుతున్నారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాలివాహన ఫెడరేషన్ చెర్మెన్ తుగ్గలి నాగేంద్ర టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. నాగేంద్ర సమక్షంలో టీడీపీ సభ్యత్వాన్ని తీసుకున్నారు. గ్రామాలలో అభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమని ప్రజలు తెలుసని నాగేంద్ర అన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి, బోయ భీముడు, ఎరుకలి సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

యువతనే భావితరాలకు భవిష్యత్తు

విశాలాంధ్ర – ఎమ్మిగనూరు టౌన్: పట్టణానికి చెందిన నరసింహ ఆచారి దర్శకత్వం వహించిన రంగస్వామి సినిమా స్థానిక శ్రీనివాస థియేటర్ నందు విజయవంతంగా ప్రదర్శింపబడు తున్న సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఇంటర్నేషనల్ ఫెడరేషన్ సభ్యులు డాక్టర్. కదిరి కోట శాంతి రాజ్, డాక్టర్. బారికి చంద్ర శేఖర్ చిత్ర దర్శకుడు నరసింహ ఆచారిని అభినందిస్తూ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరుకు చెందిన నరసింహ ఆచారి ఒక గొప్ప సందేశాన్ని సమాజానికి అందించారని కొనియాడారు. పెడదోవ పడుతున్న యువతను సక్రమమైన మార్గంలో పయనించే విధంగా సినిమాను ఎమ్మిగనూరు పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించామన్నారు. ఇలాంటి సందేశాత్మకమైన చిత్రాలు మరెన్నో నిర్మిం చాలని ఆశాభావం వ్యక్తం చేశారు. దర్శకుడు నరసింహ ఆచారి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసై మంచి భవిష్యత్తును పోగొట్టుకొని తల్లిదండ్రులకు భారంగా మారారని దేశ భవిష్యత్తును మార్చాల్సిన యువతే ఈ విధంగా చెడు వ్యసనాలకు భానిసలవ్వడంతో తన మనసు చెలిచి పోయిందని, అందుకు ఏదో విధంగా తనవంతు కృషిగా ఈ సినిమాను రూపొందించామని తెలిపారు. హరినాథ్, శ్రీనివాస్, స్నేహితులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెప్పిన సాక్ష్యధారాలతోనే ఎన్ఎంసీకి నివేదిక సమర్పించాం

విశాలాంధ్ర – కర్నూలు వైద్యశాల: నేషనల్ మెడికల్ కౌన్సిల్ యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల పత్రికల్లో ర్యాగింగ్ వార్తాంశాలపై విచారణ చేసి నివేదిక సమర్పించాల్సిందిగా కోరిందని, వారి ఆదేశాల మేరకు కాలేజీ యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో విద్యా ర్థులతో వేరువేరుగా కలిసి మాట్లాడడం జరిగిందని, లిఖిత పూర్వకంగా వారి అభిప్రాయాలను తీసుకున్నామని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీనియర్, జూని యర్ విద్యార్థుల మధ్య సుహృద్భావ వాతా వరణం వుందని తెలిపారు. తమ విచారణలో క్లాసులకు షూస్ వేసుకొని, షేవ్ చేసుకుని వెళ్ళాలని, స్టడీ పర్పస్ రిఫరెన్స్ కోసం స్టడీ యాప్‌లను సూచించారని ఏ విషయంలో బలవంతం చేయలేదని, కేవలం సూచనలు మాత్రమే చేశారని విద్యార్థులు తెలిపారని చెప్పారు. ఇదే విషయాన్ని ప్రొఫెసర్‌ల కమిటీ ముందు డిఎల్ఎస్ఏ జడ్జీ వద్ద చెప్పారని తెలిపారు. ఫ్రెషర్స్ డే కోసం బ్లడ్ గ్రూపింగ్ సందర్భంగా కలిసినప్పుడు సూచనలు చేశారని తెలిపారన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలిగించే అభ్యంతరకరమైన, ఇష్టంలేని పనులు బలవంతంగా చేయిస్తే ర్యాగింగ్ క్రిందికి వస్తుందని, అలాంటి పరిస్థితి ఇక్కడ లేదన్నారు. విద్యార్థులు చెప్పుకోరని భావించినా తమ పిల్లలకి ఇబ్బంది ఏర్పడితే ఏ తల్లితండ్రులు ఒప్పుకోరని, ఫిర్యాదు చేసే వారని అందువల్లనే ఈ సంఘటనలో విద్యార్థులు, వారి తల్లి తండ్రులు ఎలాంటి ఫిర్యాదు చేయలేదన్న విష యాన్ని గమనించాలని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే సమాచారం ఇస్తే వారి పేర్లని గోప్యంగా ఉంచుతామని తెలిపారు. యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు కాలేజీ ప్రిన్సి పాల్, సూపరిం టెంట్ డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్‌లు డాక్టర్ హరి చరణ్, డా.రేణుకాదేవి, డా.విజయానంద బాబుల ఆధ్వర్యంలో విచారణ నిర్వహించడం జరిగిందన్నారు.

యూరేనియం తవ్వకాలను తక్షణమే ఆపేయాలి

విశాలాంధ్ర బ్యూరో– కర్నూలు: యూరేనియం తవ్వకాలను ఆపాలని దేవనకొండ మండలం, పి.కోటకొండ గ్రామానికి చెందిన ఈడిగ దేవేంద్ర, కప్పట్రాళ్ళ సూరి, కప్పట్రాళ్ళ సర్పంచ్ చెన్నమ నాయుడులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద వారు ఆందోళనకు దిగారు. దేవనకొండ మండలం కప్పట్రాళ్ల, పి.కోటకొండ, బేతపల్లె, జిల్లెలబుడగల గ్రామాలకు చెందిన గ్రామస్తులు పెద్దఎత్తున కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి, అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కప్పట్రాళ్ల రిజర్వాయర్, కౌలుట్ల చెన్నకేశల స్వామి మొలమీద యురేనియం తవ్వకాలను తక్షణమే నిలిపేయాల న్నారు. ఈ తవ్వకాల వల్లమానవ మనుగడకే ప్రమాదం జరుగుతుందన్నారు. కడప జిల్లాలో తవ్వకాలు జరగడం వలన అక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యురేనియం తవ్వ కాలు జరపడం వలన తాగునీరు కలుషితం అవుతుందన్నారు. వ్యవసాయమే జీవనాధరాంగా బతికే రైతులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. వాతావరం కలు షితమై అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. ప్రజలకు నష్టం కలిగించే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని వారు హెచ్చరిం చారు. నాయకులు మల్లిఖార్జున, పి.కోటకొండ సర్పంచ్ లింగన్న, గ్రామ పెద్దలు హనుమంత రెడ్డితోపాటు నాలుగు గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నాలుగు మండలాలుగా విభజించాలి

విశాలాంధ్ర – ఆదోని : ఆదోని మండలంలో 43 గ్రామాలు ఉండగా 4 మండలాలుగా విభజించి అధికార వికేంద్రీకరణ చేసేందుకు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. సోమవారం సచివాలయంలోని సీఎంఓ కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదోని రూరల్ మండలం రాష్ట్రంలోని రెండో అతి పెద్ద మండలం అని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఒకే మండలం ఉండడం కారణంగా అధికారులు తక్కువగా ఉండడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు కూడ తక్కువ రావడం వల్ల అభివృద్ధి నోచుకోవడం లేదని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలోని వేరే నియోజకవర్గాల కన్నా ఎక్కువ నిధులి స్తేనే ఆదోని నియోజక వర్గంలోని తాగు నీరు, సాగునీరు సమస్యలు ప్రతి గ్రామానికి మంచి రోడ్లు ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. 25 కోట్లు ఎన్ఆర్‌జీఎస్ నిధులు మండలానికి కేటాయించాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

క్షేత్రస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేద్దాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర – ఆస్పరి : వైసీపీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని ఎమ్మెల్యే భూసేని విరుపాక్షి అన్నారు. సోమవారం రామతీర్థం క్షేత్రంలో ఆస్పరి మండలం జెడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైయస్సార్సీపి పార్టీ పటిష్ట నిర్మాణం దిశగా అడుగులు వేసేందుకు గ్రామ కమిటీలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే భూసేని విరుపాక్షి మాట్లాడుతూ నాలుగు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ఈ సమావేశంలో వైసీపీ మండల కన్వీనర్ పెద్దయ్య, జడ్పిటిసి దొరబాబు, ఎంపీపీ సుంకర ఉమాదేవి భర్త సుంకర రామాంజనేయులు, జిల్లా కేడీసీసీ మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, సింగిల్ విండో మాజీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, కోకన్వీనర్ పురుషోత్తం రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు హరికృష్ణ, సచివాలయాల మండల కన్వీనర్ బసవరాజు, వైస్ ఎంపీపీ భర్త రాజన్న గౌడ్, సీనియర్ నాయకులు దత్తాత్రేయ రెడ్డి, శివానంద, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర – ఆలూరు: ఈరోజు ఆలూరు రోడ్లు,భవనలు అతిథిగృహంలో వైసీపీ మండల స్థాయి నాయకులతో ఎమ్మెల్యే విరుపాక్షి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఇకనుండి ప్రభుత్వ విధ్వంస రాజకీయానికి ఎదురు నిలబడి ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి ఏవిధంగా అయితే మంచి చేశారో, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి మండలంలోని గ్రామ కమిటీలు వేయడం ద్వారా నాయకులలో ఉత్సాహం రెట్టింపు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు వైస్సార్సీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

క్లోరినేట్ చేసిన నీటినే సరఫరా చేయండి

విశాలాంధ్ర - నంద్యాల: రుద్రవరం మండలంలో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చర్యలతో పాటు క్లోరినేట్ చేసిన నీటినే సరఫరా చేసి డయేరియాను నియంత్రణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఎంపీడీఓ, గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా పిజిఆర్ఎస్, ఏపీ సేవా సర్వీసులు, నైపుణ్య గణన తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రుద్రవరం మండల కేంద్రంలో డయేరియా పూర్తి నియంత్రణలోకి వచ్చేంతవరకు పారిశుధ్య చర్యలు ముమ్మరం చేయడంతో పాటు క్లోరినేట్ చేసిన నీటినే సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు సురక్షిత మంచినీటి సరఫరా చేయడంలో ఎందుకు విఫలం అవుతున్నారని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ప్రశ్నించారు. రుద్రవరం మండలంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఖచ్చితమైన సురక్షిత నీరు అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ పనితీరు మెరుగు పరుచుకోకపోతే చర్యలు తప్పవని ఆదేశించారు. జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు, మండలాల్లో రక్షిత త్రాగునీటి వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నైపుణ్య గణన శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం పిజిఆర్ఎస్ హాల్లో ఏర్పాట్లు చేశామని ఇందుకు సంబంధించి ప్రతి మున్సిపాలిటీ, అన్ని మండలాల నుండి ప్రతిభగల ఇద్దరు డిజిటల్ అసిస్టెంట్లు శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయిలో ఉన్న సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈనెల 31వ తేదీన ప్రభుత్వ సెలవు దినం అయినందున 30వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాన్ని డ్రా చేసుకొని నవంబర్ 1వ తేదీన లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా కలెక్టరేట్ ఏఓ రవికుమార్ అవినీతి నిర్మూలనపై అధికారులందరిచే ప్రతిజ్ఞ చేయించారు.

కుర్చీలో కుమ్ములాట

- నీదా.. నాదా పై అంటున్న ఆ నలుగురు నేతలు
- అధిష్టానం చూపు ఎవరి వైపు..?
- క్యాడర్లో అయోమయం...
- తూతూ మంత్రంగా ఇంచార్జ్ భాధ్యతలా ?

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : నియోజకవర్గంలో గత సార్వత్రిక ఎన్నికల్లో బీసీ నినాదంతో వైసీపీ అధినేత ఓ మహిళ నేతకు టికెట్ కేటాయించడం జరిగింది. ఈ ఎన్నికలలో ఆమె ఓటమి చవి చూసింది. దీనికి కారణాలు ఎన్నోవున్న ఎన్నికలలో పరాజయం చెందినప్పటి నుండి ఇప్పటి వరకు నియోజకవర్గానికి నెలకు ఒకసారి వస్తూ చిన్న పిల్లలను బుజ్జగించేలా పార్టీ శ్రేణులను బుజ్జగిస్తూ వారి మధ్య విభేదాలను సరి చేస్తూ వెళ్ళిపోతుండే తప్ప నియోజకవర్గంపై దృష్టి సాధించకపోవడం, క్యాడర్‌కు అందుబాటులో లేక పోవడం, అధికార పార్టీ క్యాడర్కు దీటుగా ప్రతిపక్ష క్యాడర్ ఉన్నా పార్టీ శ్రేణుల్లో మాత్రం ఏదో ఓక అయోమయం నెలకొంది. ఇదే అదునుగా భావించి అధికార పార్టీ నేతలు ప్రతిపక్ష పార్టీ శ్రేణులతో బేరా సారాలు మొదలెట్టేసారా, లేక పట్టణంలోని ప్రతి పక్ష క్యాడర్ పార్టీ మారుతున్న వలసలు నివారించడంలో ఆ మహిళ నేత విఫలమవుతుందా అని పట్టణంలో ప్రజలు చర్చించు కుంటున్నట్టు గమనార్హం. ఆమెకు వ్యాపారం పైన ఉన్న శ్రద్ధ నియోజకవర్గంపై లేదని అధికార పార్టీ శ్రేణులలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో మరో వైపు ఎక్కువగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ తమ నాయకుడికే సీటు దక్కుతుందని, ప్రస్తుతం తమ నాయకుడికే ఇంచార్జిగా నియమించే అవకాశాలున్నాయని మాజీ ఎమ్మెల్యే తనయుడి వర్గం బహిరంగంగానే చెప్పుకుంటున్నారని, దానికి తగ్గట్టుగానే మాజీ ఎమ్మెల్యే తనయుడు పార్టీ ప్రస్తుత ఇన్చార్జితో పాటు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా తను పార్టీ శ్రేణులతో కార్యక్రమాలు చేపట్టడం, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండటం, ఆయన జన్మదిన వేడుకల్లో అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారని , అదే విధంగా అనారోగ్యంతో మరియు ప్రమాదవశాత్తూ గాయపడిన పార్టీ శ్రేణులను ఆయనే స్వయంగా వెళ్లి పరామర్శించడాలు చేస్తుండటంతో



తండ్రి అడుగు జాడలోనే తనయుడు నడుస్తున్నట్లు తన క్యాడర్ను బలోపేతం చేసుకుంటున్నాడని తన వర్గీయులు చెప్పుకువస్తున్నట్లుగానే పరిస్థితులు కనిపిస్తున్నాయని, ప్రస్తుత ఇంచార్జీ భాధ్యతలు ఆయనకే ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే మాత్రం పార్టీ అధిష్టానం నిర్ణయానికే కట్టుబడి ఉన్నానని తన క్యాడర్కు తెలియజేసారని సమాచారం. మరో వైపు పలుమార్లు పార్టీ సీటు కోసం ఆశించి భంగపడ్డ బీసీ నేత వర్గీయులు మాత్రం ఈ మారు టికెట్ మార్పు అంటూ ఉంటే తమ నాయకుడికే దక్కుతుందని, గతంలో అధిష్టానం కూడా మాట ఇచ్చిందని చెప్పుకుంటున్నారు. ఆయన కూడా పార్టీ ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ శ్రేణులతో ప్రస్తుత ఇన్చార్జితో మరియు వర్గీయులతో స్నేహ పూర్వకంగా మెలుగుతూ అందరి మెప్పు పొందుతూ పట్టణంలోనే అందుబాటులో ఉంటూ అధిష్టానం దృష్టిలో మెప్పు పొందేలా తన స్థానాన్ని భర్తీ చేసుకుంటున్నారని సమాచారం. మరీ ఈ సారి ఇన్చార్జి సీటు ఎవరికి వరిస్తుందోనని తెలియక క్యాడర్లో అయోమయం నెలకొంది. ఒక వేళ సీటు మార్పు జరిగితే తమ పరిస్థితి ఎలా ఉంటుందో తెలియని పరిస్థితిలో క్యాడర్ ఉందని, ప్రస్తుత పరిస్థితితో ముందు నొయ్యి వెనుక గొయ్యిలా మారటంతో, అలాగే అధిష్టానం ఇంచార్జీగా ఎవరిని నియమిస్తుందో అధికారిక ప్రకటన చేయకపోవడంతో పార్టీ శ్రేణులు అధికార పార్టీ ప్రలోభాలకు తలొగ్గి ఇప్పటికే ఎనిమిది మంది కౌన్సిలర్లు పార్టీని వీడారని, మరి కొందరు ఇంచార్జ్ లేకపోవడము, చైర్మన్, వైస్ చైర్మన్లు విధి నిర్వహణ కూడా కావచ్చని అందువల్లే అధికార పార్టీలోకి చేరారని, అయితే మరలా అయిదు నుంచి ఆరు మంది పార్టీ వీడుతున్నారని విశ్వసనీయ సమాచారం. ఇదిలాగే కొనసాగితే భవిష్యత్తులో అధికార పార్టీ బలపడి, ప్రతిపక్ష పార్టీ నిర్వీర్యం అవుతుందేమోనని ప్రజలలో గట్టి చర్చ జరుగుతుంది. మరీ ఈసారీ సీటు ఎవరికి ..? మహిళా నేతకా..? మాజీ ఎమ్మెల్యేకా..? ఆయన తనయుడికా..? లేక మరో బీసీ నేతకా..? అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: నంద్యాల పట్టణంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్త నిరసన పిలుపులో భాగంగా నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసాకి అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు కె.మహమ్మద్ గౌస్, సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్‌లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయ్య, భాస్కరాచారి, యూనియన్ నాయకులు ఆదాము, రామకృష్ణ, రామాంజనేయులు కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరుగని పోరాటం

విశాలాంధ్ర - ఆస్పరి: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ అలుపెరుగని పోరాటం చేస్తోందని సంఘం జిల్లా కార్యదర్శులు దేవ పాల్, వెంకటేష్ తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభను మండల అధ్యక్షులు రంగన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుటిఎఫ్ స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. హక్కుల కోసం, ప్రభుత్వ విద్యారంగ పరక్షణ కోసం, ప్రత్యామ్నాయ విద్యా విధానం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించిన చరిత్ర యుటిఎఫ్ కే ఉందన్నారు. అనంతరం ఆస్పరి మండల నూతన కమిటీని ఎన్నికల అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షులుగా కాసయ్య, అధ్యక్షులుగా బాబు సహాధ్యక్షురాలు సువర్నమ్మ, ఆదెప్ప, ప్రధాన కార్యదర్శి గా బాబు ఆర్థిక కార్యదర్శి ఖలీల్, జిల్లా కౌన్సిలర్స్ గా కృష్ణవేణి, పవన్ కుమార్, మోదిన్ భాషా,ప్రతాప్ రెడ్డి మండల కార్యదర్శులుగా సుధాకర్ గిరిజాదేవి, లక్ష్మన్న రఘునాథ్, మునెప్ప, జైపాల్, వెంకటన్న సుధాకర్ గిరిజాదేవి లక్ష్మన్న రఘునాథ్, అల్లన్న, వెంకటన్న, నిర్మలమ్మ, రవీంద్రనాయక్, మీనా, కేశవులు ఆదినారాయణ,దర్శన్ లాల్,హసన్ తదితరులను ఎన్నుకున్నారు.

వైద్యుల సమస్యలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లుతా : ఎంపీ

విశాలాంధ్ర - నంద్యాల : వైద్యవృత్తి ఎంతో బాధ్యతగా, జాగ్రత్తగా, వత్తిడితో చేయాల్సి ఉంటుందని, డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనదని, వైద్యుల సమస్యలు కూడా తాను ఒక డాక్టర్‌గా బాధ్యత తీసుకొని కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఎంపీగా తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. నంద్యాల మధుమణి నర్సింగ్ హోం సమావేశ మందిరంలో ఐఎంఏ ఆధ్వర్యంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైద్యులనుద్దేశించి ఎంపీ శబరి మాట్లాడుతూ కోల్ కత్తా నగరంలో డ్యూటీ డాక్టర్ సన్య పై దాడి చేసి అత్యాచారం, హత్య చేయడం చాలా బాధేస్తోందని, దేశంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. రాత్రి వేళలో డ్యూటీ డాక్టర్లకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని, రాష్ట్ర వైద్యుల రక్షణ చట్టంలో సవరణలు చేసి ఏడేళ్లు దోసులకు శిక్ష పడేలా చూడాలని, డాక్టర్ల ప్రొటక్షన్ యాక్టు కేంద్రం తీసుకురావాలని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం విచారణ చేసి ప్రాథమిక ఆధారాలు ఉంటేనే డాక్టర్లపై పోలీసులు కేసు నమోదు చేయాలని ఆమె కోరారు. నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో డాక్టర్ వసుధరాణి నాయకత్వంలో వైద్యులు నల్లమల అరణ్యంలోని చెంచు గూడెంలకు వెళ్లి ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ, మాజీ నంద్యాల అధ్యక్షురాలు డాక్టర్ వసుధరాణి, ప్రస్తుత అధ్యక్షులు డాక్టర్. సి. మధుసూదన్ రావు, కార్యదర్శి. డాక్టర్ ఫణిత్ కుమార్, సీనియర్ డాక్టర్ గెలివి సహదేవుడు, వైద్యులు విజయభాస్కర్ రెడ్డి, అనిల్ కుమార్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రతి కార్యకర్త నిరంతరం పోరాడాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: ప్రజా సమస్యలపై ప్రతి కార్యకర్త నిరంతరం అధ్యయనం చేస్తూ పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పిలుపునిచ్చారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ 3వ పట్టణ మహాసభ తేరు బజార్‌లోని శ్రీ పద్మశాలి కళ్యాణ మండపం నందు ఏ. సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలపై అధిక ధరలు విద్యుత్ చార్జీల పెంపుతో భారాలు మోపుతున్నాయని అన్నారు. దేశంలో రాష్ట్రంలో జిల్లాలో ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై నిరంతరం అధ్యయనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో చేసిన తీర్మానాలను భవిష్యత్తులో అమలు చేయటానికి సిపిఎం పార్టీ కొత్తగా ఏర్పడిన పట్టణ కమిటీ కృషి చేయాలని నిర్ణయించింది. ఎమ్మిగనూరులో ప్రధానంగా అత్యధికంగా ఉన్న చేనేత కార్మికులకు టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేస్తామని చెప్పి స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల హామీలులో పేర్కొన్న పాలకులు టెక్స్టైల్ పార్కు నిర్మాణం ఏర్పాటు ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ఎమ్మిగనూరు పట్టణ జనాభా విస్తరణ వల్ల తాగునీటి సమస్య జటిలమవుతున్నది. కాబట్టే గతంలో ఏళ్ల కింద నిర్మించిన పాత పైప్లైన్ స్థానంలో కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయాలని . అదనపు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును కూడా నిర్మించాలి. పట్టణంలో వీధుల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా, ప్రమాదకరంగ ఉంది. తక్షణమే రోడ్ల నిర్మాణం సమస్యలు పరిష్కారం చేయాలి. కర్నూల్-కోడుమూరు రోడ్డు గుంతల మయమై రోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. యుద్ధ ప్రాతిపదికన ఈ రోడ్డు నిర్మించాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించి నిధులు కేటాయించి, నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడే దానికి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎమ్మిగనూరు పట్టణ పరిధిలో ప్రతి జిన్నింగ్ ఫ్యాక్టరీల లో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమానికి ఉపయోగపడే సమగ్ర చట్టాన్ని అమలు చేసి, కార్మికుల జీవితాలు మెరుగుపడే వేతనాలు నిర్ణయించాలి. గతంలో ఎమ్మిగనూరు పట్టణ మండలం రైతులు ఎల్ఎల్సీ నీటి ఆధారంగా పంటలు పండించే వారు. అయితే గత 15 సంవత్సరాల నుండి ఎల్ ఎల్ సిఆయకట్టు రైతులకు అయకట్టు చివర భూములకు నీరు అందించాలి. పట్టణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు ఉపాధి పనుల చట్టాన్ని అమలు చేయాలి. ఉపాధి కల్పనకు అవ సరమైన విద్యను అందించే ప్రభుత్వ టెక్నాల జికల్ యూనివర్సిటీ నిర్మాణము చేయాలి. ఈ తీర్మానాల అమలు కోసం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పోరాటాలు చేసి, సమస్యలు పరిష్కారమయ్యే రీతిలో ఉద్యమాలు చేపడతామన్నీరు. పట్టణ కమిటీ సభ్యులుగా సి.హనుమంతు, బి.రాముడు, యు.రమేష్, కృష్ణ, యు.లక్ష్మీనరసయ్య ఏ. సురేష్ మరో నలుగురు కమిటీ సభ్యుల తో 11 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సంఘటన పర్వ్ - 2024 రాష్ట్ర స్థాయి సదస్సు

విశాలాంధ్ర - నంద్యాల : సంఘటన పర్వ్ - 2024 రాష్ట్ర స్థాయి సమావేశంలో జిల్లా కో ఆర్డినేటర్ అభిరుచి మధుపాల్గొన్నారు. జిల్లా సభ్యత్వ నమోదు వివరాలను, క్రియాశీలక సభ్యత్వ నమోదు వివరాలను బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, బిజెపి రాష్ట్ర నాయకులతో జిల్లా కో ఆర్డినేటర్ అభిరుచి మధు పాల్గొని రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వాలపై, పార్టీని ప్రజల్లోకి తీసుకు వెళ్లడంపై, బలోపేతం చేయడంపై కూలంకుషంగా చర్చించినట్లు మధు తెలిపారు.

ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద అక్రమణాల తొలగింపు

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని నూనెపల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద అక్రమణాల తొలగింపునకు మున్సిపల్ శాఖ శ్రీకారం శ్రీకారం చుట్టింది. పోలీస్ బందోబస్తు నడుమ ఆక్రమణల తొలగింపు ప్రారంభించారు. ఈ సందర్భంగా నూనెపల్లె బ్రిడ్జి కింద ఉన్న హెూటళ్ళను, షాపులను కులగొట్టారు. మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా మా షాపులను కూలగొడితే మాకు జీవనోపాధి ఎక్కడ ఉంటుందని బాదితులు ప్రశ్నించారు. తమకు జీవనోపాధి చూపించాలని వారు అధికారులను వేడుకున్నా, నిర్దాక్షిణ్యంగా పోలీసు బందోబస్తు నడుమ ఆక్రమణలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, సిఐలు మల్లికార్జున, సూర్యమౌళితో పాటు పెద్ద సంఖ్యలో పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రం అయినందున ఇటువంటి అక్రమ అక్రమ కట్టడాలను, బ్రిడ్జి కింది వాటిని కూల్చడంతో పాటు బ్యూటీఫికేషన్ ఏర్పాటు చేస్తామని ప్రజలు, వ్యాపారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - కర్నూలు రూరల్: రక్తదానం మరొకరికి ప్రాణదానమని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసే ప్రాణదాతలు కావాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు వారి సహకారంతో జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఉచిత మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పోలీసు అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో జిల్లా ఎస్పీ రక్తదానం చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో కర్తవ్యమే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల స్పూర్తితో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. రక్తదానం చేయడం అంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మ కల్పించడమేనన్నారు. ఈకార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, శ్రీనివాసరావు, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, కర్నూలు గవర్నమెంట్ హస్పిటల్ బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్ కిరణ్, సిఐలు, ఆర్ ఐలు ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నిర్వహణ

విశాలాంధ్ర - కర్నూలు రూరల్: అక్టోబరు 28వ తేది నుండి నవంబరు 3వ తేది వరకు జరిగే విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష అన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నిర్వహణలో భాగంగా సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం వంటి అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 28వ తేది నుంచి నవంబరు 3వ తేది వరకు కల్చర్ ఆఫ్ ఇంటీగ్రిటీ వేఇ నేషన్స్ ప్రాస్పరిటీ అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించ డం జరుగుతుందన్నారు. వాక్‌థాన్‌లు, మారథాన్‌లు, వీధి నాటకాలు, గ్రామ సభలు మొదలైన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, బల్క్ ఎస్ఎంఎస్, ఈ-మెయిల్‌లు, వాట్సాప్‌ల ద్వారా వీటి గురించి విస్తృతంగా వివిధ సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర - వెలుగోడు : రాష్ట్రంలోని వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ శ్రీనివాస గౌడుకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్రంలో వడ్డెర కులస్తులు దాదాపుగా 45 లక్షల కలిగి, వడ్డెర కులస్తులు నూటికి 95 శాతం కూలీ పని చేసి జీవనం గడిపేస్తున్నారని, స్వాతంత్రం వచ్చి దాదాపు 75 సంవత్సరాలు అయినా ఇంతవరకు వడ్డెరల జీవితము మారలేదని, ఇప్పటికైనా కేంద్రంలోను, రాష్ట్రంలోనూ వడ్డెర జీవోలు అమలువరిచి, నూటికి 30 శాతం ఆ శాఖలలో రిజర్వేషన్ కల్పించాలని, వడ్డెరలకు ఆర్థికంగా, సామాజికంగా విద్యాపరంగా, రాజకీయంగా ఎవరూ లేరని, కాబట్టి కూటమి ప్రభుత్వము వస్తే వడ్డెర సమస్యలు అన్నియు పరిష్కరించి తగిన న్యాయం చేస్తామని కేంద్ర ప్రధానమంత్రి మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌లు హామీ ఇచ్చారన్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వడ్డె రులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, వడ్డెర సొసైటీలకు రాయల్టీలు ఉచితంగా ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్‌కు 500 కోట్లు కేటాయించాలని, ఒక్కొక్క సొసైటీలకు 45 లక్షల కేటాయించాలని, సబ్సిడీ రుణాలు కేటాయించాలని, వడ్డెర సొసైటీలకు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కాంట్రాక్టు పనులు వడ్డెర్లకు కేటాయించాలని, మైనింగ్ లీజు కోసము గని పనులు చేసే వారికి లేబర్ కార్డు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జాతీయ కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు , రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, శివ భాస్కర్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

వైఎస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూలు : రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డిరి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి.మురళీకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం విజయవాడలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి అధ్యక్షతన ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల కోఆర్డినేటర్‌పలక్ వర్మ సమక్షంలో జరిగిన సమావేశంలో కర్నూలు జిల్లా నాయకులతో కలిసి హాజరైన మురళీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే షర్మిల ధ్యేయమని, ఓ ప్రణాళిక ప్రకారం జిల్లాల వారీగా సమావేశాలు జరపడం పార్టీ బలోపేతానికి పునాది అన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ నియోజకవర్గ ఇన్చార్జిల సమన్వయంతో పనిచేస్తే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధిస్తుందన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి అంబటి రామకృష్ణ యాదవ్, కర్నూలు జిల్లా నందలి అసెంబ్లీ నియోజక వర్గాల కోఆర్డినేటర్లు షేక్ జిలాని బాష, ఎం ఖాసింవలి, జీ రమేష్ యాదవ్, మురళీ కృష్ణంరాజు, బి.క్రాంతి నాయుడు, యు.లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, డివి సాంబశివుడు ఎస్సి బజారన్న, షేక్ ఖాజా హుస్సేన్, అనంతరత్నం, ఈ లాజరస్, వెంకట సుజాత, సాయి కృష్ణ తిప్పన్న నాయుడు, ఎన్ సుంకన్న ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ బుక్ లెట్స్‌లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - కర్నూలు: ప్రకృతి వ్యవసాయ బుక్ లెట్స్‌ను కలెక్టర్ పి.రంజిత్ బాష ఆవిష్కరించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రచురించిన పకృతి వ్యవసాయానికి సంబంధించిన బుక్ లెట్స్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాచారాన్ని మరింత మెరుగ్గా వ్యాప్తి చేసేందుకు రైతు సాధికార సంస్థ వారు హ్యాండ్ బుక్ లెట్స్, ప్యాకెట్ బుక్ లెట్స్ లను ప్రచురించడం జరిగిందని అన్నారు. ప్రచురించిన ఈ బుక్ లెట్స్ ను జిల్లాలోని 25 మండలాలలో గల 141 రైతు సేవ కేంద్రాలకు, మరియు 247 గ్రామ ఐక్య సంఘాలలోని మహిళా రైతులకు అందేలా చూడాలన్నారు. రైతులందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించేందుకు అవసరమైన రీతిలో సార్వత్రిక సూత్రాలు, సప్త సూత్రాలు, ఏ గ్రేట్, ఏటీఎం, కషాయాల తయారీ విధానం వంటి వాటిని ఈ బుక్ లెట్స్ లో రైతులందరికీ అర్థమయ్యే రీతిలో ప్రచురించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, జిల్లా రెవెన్యూ అధికారి సి వెంకటనారాయణమ్మ, జిల్లా వ్యవసాయ అధికారిని పిఎల్ వరలక్ష్మి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ చంద్రశేఖర్, లక్ష్మయ్య వంశీకృష్ణ, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సందీప్ కుమార్, నాచురల్ ఫామింగ్ అసోసియేట్స్ మల్లికార్జున, బాసిద్, జగదీష్, భుజేశ్వరుడు, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం.. వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల పరిధిలోని భీమునిపాడు గ్రామానికి చెందిన హుస్సేన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 20 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల మేరకు భీమునిపాడు గ్రామానికి చెందిన హుస్సేన్ అను వ్యక్తి కోవెలకుంట్ల బస్టాండ్ దగ్గర మద్యం బాటిళ్లు తన ఊరికి తీసుకెళ్తుండగా సమాచారం అందడంతో తన సిబ్బందితో కలిసి మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకొని హుస్సేన్ అదుపులోకి తీసుకుని అతని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.